వికీపీడియా

నిడదవోలు సర్వేశ్వరరావు

From వికీపీడియా

నిడదవోలు సర్వేశ్వరరావు

తండ్రి : కళాప్రపూర్ణ శ్రీ నిడదవోలు వేంకటరావుగారు

నిడదవోలు సర్వేశ్వరరావు

నిడదవోలు సర్వేశ్వరరావు

జననం	నిడదవోలు సర్వేశ్వరరావు 1932, ఫిబ్రవరి 10 ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా
మరణం	1994 జనవరి 10
వృత్తి	Telugu Lecturer
మతం	హిందూ
భార్య / భర్త	శ్రీమతి మహలక్ష్మి
పిల్లలు	విలానీ ,లవలీ

నివాసం: హైదరాబాదు

జననం: 1932 ఫిబ్రవరి 10

మరణం: 1994 జనవరి 10

జన్మస్థలం: : ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా

పాఠశాలలో విద్యాభ్యాసం: : విజయనగరం, కాకినాడ, మద్రాసు

కళాశాల విద్యాభ్యాసం:: మద్రాసు

ఉద్యోగం: : ఎ.సి. కాలేజ్, గుంటూరు 1954-55; ప్రాచ్యలిఖిత అముద్రిత గ్రంధాలయం, మద్రాసు విశ్వవిద్యాలయం; 1958-58; వివేక వర్ధినీ కళాశాల, హైదరాబాదు 1960-1991

వివాహం: 1968

భార్య: శ్రీమతి మహలక్ష్మి

సంతానం: ఇద్దరు అమ్మాయిలు ; విలానీ ,లవలీ

సాహిత్య వ్యాసంగం:

1. బి.పియర్సన్ డెమొక్రసీ ఇన్ వరల్డ్ పోలిటిక్స్" తెలుగు అనువాదం

2. "క్రాస్" క్రైస్తవ మత గ్రంథానికి తెలుగు అనువాదం

3. రేడియో ప్రసంగాలు

4. అముద్రిత గ్రంథ సంస్కరణలు

5. గీత రచనలు: పారిజాతమాల (అయ్యప్ప భక్తి గీతమంజరి) PDF LINK :

[[https://archive.org/details/parijatamala-ayyappa-devotional-songs-dr-kjyesudas]]

అంకితము భూతనాథ సదానంద సర్వభూత దయాపరః రక్ష రక్ష మహాబాహు శాస్తే తుభ్యం నమోనమః నా అభీష్ట దైవమైన అయ్యప్ప స్వామి చరణారవిందములకు ఈ పారిజాతమాల నాతలపుల పూమాల స్వామి! నీ ఎద మెరిసే నా భక్తి గీతమాల-- నిడదవోలు సర్వేశ్వరరావు

అభినందన :

1. Padmashree Dr. K.J Yesudas: For the devotional Service of Lord Ayyappa my great writer Nidadavolu Sarweshwara Rao is so keen on starting a Valuable Makara Jyothi Trust and with that he is releasing a valuable book entitled **"Parijatha Mala"** May God Lord Ayyappa bless him & his family for his devotional Venture. your's ....**K J Yesudas**

2. Being a devotee of Lord Ayyappa, I am happy that Sri Sarveswara Rao is bringing out a book entitled **'Parijathamala' (Devotional Songs on** Lord Ayyappa)**. May Lord Ayyappa shower his blessings on him and his family.** Madras, 11-11-93. Sd./- JAYASUDHAKAPOOR

jayasudha kapoor (https://te.wikipedia.org/wiki/%E0%B0%9C%E0%B0%AF%E0%B0%B8%E0%B1%81%E0%B0%A7)

3. చిరంజీవి సర్వానికి ఆశీస్సులు నీ '**పారిజాతమాల**' చదివాను
ఒడలు పులకించింది. నేత్రాలు అర్ధనిమీలితాలయ్యాయి. వీనులకు క్యాసెట్లు విందుచేశాయి. మేను పరవశించింది. శబరి గిరీశ ధ్యానాభ్యాసవశీకృతమైన నీమనసరస్సు నుండి ఉద్భవిల్లిన భక్తి భావతరంగాలే నీగేయాలు. ఇది భక్తి రసాయనం. గేయ రచనా శిల్పివి. గేస్తురాలు మహలక్ష్మి శ్రీమతీ, ధీమతి. గానం ఆమెది గీతం నీది. పరిమళము చెడదు నీకృతి నిరతము అయ్యప పదార్చనీయులకు మనోహరముగు, దివినుండి మహాధరణిని కృష్ణుడు నిలిపిన దామముకతనన్ నీకృతి హిమకరజ్యోతి. **మకరజ్యోతి** కరజ్యోతి స్వామియే శరణం..... 14.11.93, హైద్రాబాద్.....**సుందరేశ్వర రావు**.

'***అయ్యప్ప గీత రచయిత, తెలుగు అనువాదం రచయిత కూడ***'...

ముందుమాట

1983లో **పద్మశ్రీ డాక్టరు కె.జె. ఏసుదాసుగారు అయ్యప్పస్వామి భక్తిగీతాలు** వ్రాయటానికి నన్ను త్రివేంద్రం పిలిపించారు. వ్యవధి ఎక్కువ లేనందువల్ల విమానంలోరమ్మని రెండు రోజులలో పాటలు పూర్తి చెయ్యాలని చెప్పారు. వారిచ్చిన బాణీలకు పాటలు వ్రాశాను. అప్పటికి నాకు అయ్యప్పస్వామిని గూర్చి ఏమీ తెలీదు. అయినా పాటలు రమణీయంగా వ్రాయటం గమనించి 'అయ్యప్ప దయా, పూర్వజన్మ సుకృతం ఉండటం వల్లనే మీరిలా వ్రాయగలిగారు' అనిమెచ్చుకున్నారు. అప్పుడు దీక్షలో ఉన్నారు. సందర్భంగా వెలువడిన **తరంగిణి వారి Vol.2** కేసట్టు ఈనాటికి సర్వజనాదరణ పొందటం నా అదృష్టం. ఆ తరువాత మద్రాసులో 1989లో తరంగిణి కేసట్టు నా పాటలతో వెలువడింది. సందర్భంలో స్వామిదీక్ష తీసుకోవటం జరిగింది. మొదటిసారి నా పాటలు దాసన్నగారు (ఆయన్ని ఆత్మీయులు పిలిచేపేరు) పాడి రికార్డు చేస్తున్నప్పుడు నాలో నాకే తెలియని అయ్యప్పస్వామి మీద అచంచలమైన భక్తివిశ్వాసాలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం దీక్ష తీసుకుని సతీసమేతంగా స్వామిని దర్శిస్తున్నాను. జీవితాంతం ఇలా కొనసాగాలని స్వామిని వేడుకుంటున్నాం. ఈ సంవత్సరం దాసన్నగారి శరణ తరంగిణి నా పాటలతో వెలువడింది. తరంగిణి సంస్థ నా కిచ్చిన ఈ అవకాశ ప్రభావం వల్లనే మద్రాసు శ్రీనివాసా ఆడియో విడియో వారు **"అయ్యా అయ్యా అయ్యప్పా"** అనే పేరుతో **మనూగారు (నాగూర్ బాబుగారు)** గానం చేయగా నా పాటలు కేసట్టు వెలువరించారు. ఆ తరువాత సుప్రీం వారికి, బాలాజీ వారికి, సంగీతవారికి దైవగీతాలు వ్రాయగా కేసట్ల రూపంలో అవి విడుదల అయ్యేయి. వాటి వివరాలు ఈ పుస్తకంలో వేరొకచోట ఇచ్చాను.

తరంగిణి వారికి నేను వ్రాసిన పాటలు రెండు మూడు కేసట్లుగా దాసన్నగారి సుమధురగానంతో వెలువడవలసి ఉన్నాయి అముద్రిత గ్రంథాల్లాగ నేను గొప్ప గీతరచయిత కావాలని మానాన్నగారు **కళాప్రపూర్ణ శ్రీ నిడదవోలు వేంకటరావుగారు** నాగురించి శతకంలో ఇలా అన్నారు..

ఆ సమ రీతి తాను వెలుగొందు ఎమేసియునయ్యెతా

వాసిని గాంచినాడును వాగ్గరిమంబు తెలుంగునన్ నుప

న్యాసకు డౌచు గేయరచనాఢ్యుడునై తనరారె పాటలం

ఆ సరి లేని రీతి ప్రజలందరు మెచ్చగ వేంకటేశ్వరా

ఇది నిజ కావటం అయ్యప్పస్వామి దయవల్లనే చిన్ననాటినుండి హిందీ ట్యూన్లకి తెలుగు పాటలు వ్రాయటం, అవి మద్రాసు '**బాలానందం**'లో రేడియోలో మా చెల్లెలు జోగాబాయి పాడటం, అవి బహుజనాదరణ పొందటం ఆ కాలంల్లో చాలామందికి తెలుసు. ఆకాశవాణిలో హాస్యయుత ప్రసంగాలు చేశాను. కాలేజీల్లో పనిచేస్తున్న రోజుల్లోను, ఇతరత్రా నేన విసిరిన ఛలోక్తులు ఇతరులు ఇప్పటికీ జ్ఞప్తి చేస్తూవుంటారు. నా బాధలు మరచిపోయి ఎప్పుడూ అందరితో సరదాగా ఉండటమే దానికి కారణం. ఏదైనా ఈజీగా తీసుకోవటం, అసలు సీరియస్గా ఉండకపోవటం నాకలవాటు. అందరినీ ఆనందపరచడమే నా ప్రధానాశయం. నాకు మొహమాటం ఎక్కువ. నా గురించి నేను ఎవ్వరితో ఎప్పుడూ చెప్పుకోలేదు. చాలా అంతర్ముఖుణ్ణి ఈనాడు ఈ భక్తిగీతాలతో వెలుగులోకి వస్తున్నాను. దీనికికూడా అర్ధాంగి మహాలక్ష్మి కారణం. దేవులపల్లి కృష్ణశాస్త్రిగార్కి, పాటపాడించు సతి ఊర్వశి అయితే నాకు మా శ్రీమతి పాట వ్రాయించు సఖి అయింది. అమధ్య అనారోగ్యం పాలయి వ్రాయలేని స్థితిలోవున్నపుడు తన ప్రోద్బలంతో నేను పాటలు చెబుతూవుంటే ఆమె వ్రాసింది. నా పాటలు బాణీలు అంతర్ విశ్వవిద్యాలయ పాటల పోటీలలో ప్రథమ బహుమతి పొందేయి. దాశరథిగారి 'మాట్లాడని మల్లెమొగ్గ'. విద్వాన్ విశ్వంగారి పెన్నేటి పాటలో 'అదే పెన్న అదే పెన్న "గేయాలకి నేను కూర్చిన బాణీలు ఆ కాలంలో తెలియనివారు లేరు. అవి నావీ అని ఎప్పుడూ ఎక్కడా చెప్పుకోక పోవడం వల్ల వారి వారి స్వంత బాణీలుగా చెప్పుకుంటూ ఎందరో గానం చేసి మెప్పుపొందారు. నాకు సంగీతం రాదు. గొప్ప సంగీత దర్శకుణ్ణి కావాలని చిన్ననాటి నుండి ప్రగాఢ కాంక్ష. అది భక్తి గీతరచనా వ్యాసంగంగా పరిణమించడం విధివిలాసం. ఈ పుస్తకానికి '**పారిజాతమాల**' అని పేరు పెట్టడం దైవసంకల్పితం. మా స్వామి నా కలలో కనబడి ఈ నామం స్ఫురింపజేశారు. '**పారిజాతమాల**' అయ్యప్పస్వామి కెంతో ప్రీతికరం నా అయ్యప్ప భక్తి గీతాలు చాలా మంది పుస్తకాలలో ప్రచురించి నా పేరైనా చెప్పకుండా లబ్ధి పొందారు. ఈ పుస్తకం అచ్చువేయడంలో అది కూడా ఒక కారణం. శ్రీ సుదర్శనరెడ్డిగారు స్థాపించిన '**స్వరాంజలి (భక్తి సంగీత ఆర్కెస్ట్రా)** తరపున **సర్వశ్రీ డి. సుబ్బారాయుడు, పి.వి. సుబ్బారావు, పి. బాల కామేశ్వరరావు** మున్నగు **మధుర గాయకులు** నా పాటలు ఎన్నోచోటల లపాడి శ్రోతలను ఆనందింప జేస్తున్నారు. వారికి నా కృతజ్ఞతలు. **పద్మశ్రీ K.J. ఏసుదాసుగారి**తో పరిచయమైన మహద్భాగ్యానికి కారకులు N.S.R.A. లో పనిచేస్తున్న శ్రీ పోచిరాజు వెంకటేశ్, విజయన్ గార్లు, వారికి నా కృతజ్ఞతలు. ఏ ముద్రణకైనా అర్ధ బలం అత్యవసరం. **శ్రీమతి జయసుధ కపూర్** ఆర్థికంగా సాయపడ్డారు. వారికి నా కృతజ్ఞతలు. నామీద అభిమానంతో అమూల్యమైన అభిప్రాయము లిచ్చిన ఏసుదాసుగార్కి, మా పెద్దన్న గారు **నిడదవోలు సుందరేశ్వరరావుగార్కి, జయసుధకపూర్** గార్కి నా కృతజ్ఞతాంజలులు. ప్రకటనలిచ్చి నాకు సహాయపడిన వారికి నా ధన్యవాదములు. సకాలంలో ముద్రించి యిచ్చి మాకెంతో సాయపడిన గాయత్రీ ఆర్టు ప్రింటర్సు అధిపతి శ్రీ గోపాలకృష్ణగారికి నా ధన్యవాదాలు. 1991 సంవత్సరములో **మకరజ్యోతి (సాంస్కృతిక భక్తి సమాజము)** అనే సంస్థను నెలకొల్పేను. దానికి హితవరులు **ఏసుదాసుగారు, జయసుధ గారు**. దాని ఆశయాలు ఈ పుస్తకంలోనే పొందు పరిచేను. ఈ జీవితం అయ్యప్పస్వామి సేవలోనే గడిచి పోవాలని ఆ స్వామిని ప్రార్థిస్తూన్నాను. **హైదరాబాదు 14.11.1993 స్వామియే శరణం అయ్యప్పా... నిడదవోలు సర్వేశ్వర రావు గీత రచయిత**

క్యాసట్లయిన గీత రచనలు

1. **తరంగిణి. వాల్యూం-2**. Xi8206 Stereo "అయ్యప్పస్వామి భక్తి గీతాలు" గానం: డాక్టర్ జేసుదాసు

Songs Video Link:https://archive.org/details/ayyappa-bhakti-songs-kjyesudas-vol-2-full-album-telugu-lyrics

2 **తరంగిణి - వాల్యూం-9** xi 892206 Stereo "అయ్యప్పస్వామి భక్తి గీతాలు" గానం: డాక్టర్ జేసుదాసు

Songs Video Linkhttps://archive.org/details/ayyappa-bhakti-songs-kjyesudas-vol-9-full-album-telugu-lyrics

3. శ్రీనివాస వీడియో- ఆడియో-మద్రాసు. 4 DXL 0046 అయ్యా అయ్యా అయ్యప్పా గానం: నాగూర్ బాబు గారు (మనూ)

4. సంగీతా - 4 ECDB 7731 "శ్రీ రాఘవేంద్ర గీతామృతం" గానం: శ్రీమతి ఎస్. జానకి

5. సుప్రీం ఎంటర్ ప్రైజస్ SED 051 గానం: శ్రీమతి ఎస్. జానకి “నమో గణేశా" గానం : శ్రీమతి శోభారాజు, శ్రీ డి. సుబ్బారాయుడు

6. బాలాజీ ఆడియో వీడియో 1047. "గజపయ్యా రావయ్యా". గానం: శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీ వి. అవతార లక్ష్మి,

7. బాలాజీ ఆడియో వీడియో 1048 “గణపతి సదాస్మరామి" గానం : శ్రీ పారుపల్లి రంగనాథ్, శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీమతి వి అవతార లక్ష్మి,

8. బాలాజీ ఆడియో వీడియో జాకెట్ 9 గానం: శ్రీ డి. సుబ్బారాయుడు, శ్రీమతి శశికళ, శ్రీమతి శారద, కుమారి మణిశర్మ మొ॥

9 తరంగిణి మ్యూజిక్ c. 45, tam gba tgu,249 శరణ తరంగిణి గానం: డాక్టర్ జేసుదాసు

Songs Video Linkhttps://archive.org/details/ayyappa-bhakti-songs-kjyesudas-sharanatarangini-full-album-telugu-lyrics

---

Retrieved from "https://te.wikipedia.org/w/index.php?title=నిడదవోలు_సర్వేశ్వరరావు&oldid=3897403"

This page was last edited on 9 May 2023, at 19:22.

Text is available under the Creative Commons Attribution-ShareAlike License; additional terms may apply. See Terms of Use for details.